Regd. No. H/NL 18

ఏడుప్రతి 40 పైసలు

శుక్రవారం 31-1-75

**డైబిటాల్**

అతిమూత్రము, మధుమేహమునకు ఇందు రహితము, మూత్రము, ...కము, మొ॥ చేయుచున్నది. అనుభవ సిద్ధమైన చికిత్స నివారణగుచున్నది. వర్తమానేడు 10 రో॥ రు. 10-50.

పి. యస్. ఫార్మా.

రాయాజీవీధి - నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 5

నెల్లూరు శ్రీ లీలామహల్‌లో

4 వ వారం రోజు 3 ఆటలు

లక్ష్మి ప్రొడక్షన్స్

దేవుడుచేసిన పెళ్ళి

శోభన్‌బాబు, శారద, నాగభూషణం,

లక్ష్మి నటించిన

# అర్హతకు పట్టాభిషేకం!

అర్హతకు పట్టాభిషేకమే జరిగింది! పదవికి తగిన వ్యక్తి, వ్యక్తికి తగిన పదవి సమకూడాయి. అరుదైన విషయం యిది. స్పీకరుగా ఎన్నికైనందుకు శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారిని అభినందించేముందు, స్పీకరు పదవికి ఆయన్ను అభ్యర్థిగా నిర్ణ



యించిన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును అభినందించితీరాలి!

స్పీకరు పదవికి అభ్యర్థిని సాధారణంగా అర్హతనుబట్టి నిర్ణయించడం జరగదు. ఇది కేవలం అభిమానంతో పంపకమయ్యే పదవులు. మంత్రిత్వానికి అర్హతక్కరలేదుకాని, స్పీకరుకుమాత్రం అర్హత వుండి తీరాలి. రాజ్యాంగ పరిజ్ఞానం, న్యాయశాస్త్ర పాండిత్యం వున్నా లేకపోయినా, కనీసం ఇంగ్లీషైనా చక్కగా వచ్చివుండాలి. పార్లమెంటు స్పీకరుగా శ్రీ నీలం సంజీవరెడ్డి, శాసనసభ స్పీకరుగా శ్రీ పిడతల రంగారెడ్డిగారలు న్యాయశాస్త్ర పట్టభద్రులు కాకపోవడమేకాదు, పుత్తపట్టభద్రులుకూడా కాదు. వారికి పదవులు చూపడానికి అవి ఇవ్వబడినాయి. అయినా ఇద్దరూ స్పీకర్లుగా ప్రతిభావంతులనిపించుకున్నారు; మంచి పేరుతెచ్చుకున్నారు. విద్యార్హత కంటే; రాగద్వేషాలులేని పార్టీరహిత దృష్టి, న్యాయశీలత, నిర్భీకత ఈ పదవికి అవసరం. సంజీవరెడ్డి, రంగారెడ్డిగారలు ఆ పదవుల్లో విజయులయ్యారంటే, ఆ విశిష్ట

—తరువాయి 7 వ పేజీలో

# ప్రశాంతవాతావరణం భంగపడింది!

క్రాసిరాజా ఆటకట్టు అంటే న్యాయంగా ఆట ఆడేదెవరయినా కట్టుబడి ఉండాలి కదా!

కాని కొందరికి నియమ నిబంధనలకు కట్టుబడి ఆడడం సహించరానిది. తమ గెలుపే వారికి ముఖ్యం, లేనినాడు గందరగోళం జరపడానికి వెనుతీయరు.

ఉభయ శాసనసభల సమావేశాల సందర్భంగా కాంగ్రెసు శాసనసభ్య ఓటిం

**మా హైదరాబాదు విలేఖరి**

గులో సోమవారంనాడు జరిగిన గలాటాకు కారణం ఇదే.

గిల్లికజ్జా పెట్టుకోవాలనే ఉన్నవాళ్లనా లేనివాళ్ళనా దండగుర్చి స్పీకరు పదవికి కాంగ్రెసు అభ్యర్థిని ముఖ్యమంత్రి నిర్ణయించడానికి అభ్యంతరం తెలుపుతూ అసమ్మతి వర్గం ఒక ప్రకటన చేసింది. క్రమశిక్షణా విధానం ఏమంటే వారికి యిష్టంలేనిది ముఖ్యమంత్రి చేస్తే అధిష్టాన వర్గానికి ఫిర్యాదు చేసుకోవాలి. పార్టీ నిర్ణయానికి ముఖ్యమంత్రి కట్టుబడి వుండాలని తాఖీదు తెచ్చుకోవల్సివుంది. దానికి వ్యతిరేకంగా రోడ్డుకు ముందుగా ఎక్కడం ఆ వర్గం చేసిన మొదటి తప్పు.

ముఖ్యమంత్రి, పార్టీనాయకుడు వెంగళరావుకు అసమ్మతి వర్గం చర్యలు కొత్తవి కావు. ఇదివరకు బ్రహ్మానందరెడ్డి వర్గంగా పి.వి. పైనా, తెలంగాణా వేర్పాటువాదులపైనా వేసిన ఎత్తులే. కేంద్రంలో నూ రాష్ట్రంలోనూకూడా సభాపతి పదవికి పార్టీనాయకుడే అభ్యర్థిని నిర్ణయించడం సాంప్రదాయమైంది. లోకసభకు సంజీవరెడ్డిని స్పీకరుగా ఎన్నుకున్నప్పుడు ప్రధానికూడా యీ పద్ధతినే అవలంబించింది ఎందుకంటే శాసనసభ సాఫీగా కార్యక్రమాలు నిర్వహించడానికి పార్టీనాయకుడు, సభాపతి ఒకే అవగాహన కలిగి ఉండాలికదా!

కాని ముఖ్యమంత్రిని సవాలుచేయడానికి మంచి అవకాశం చిక్కిందనుకున్న అసమ్మతివర్గీయులు పట్టరాని ఉత్సాహంతో హద్దుమీరిపోయారు. స్పీకరు అభ్యర్థి నిర్ణయంలో ముఖ్యమంత్రి హక్కును ప్రశ్నిస్తే, నియంతృత్వంగా వ్యవహరిస్తున్నాడని విమర్శిస్తే చిక్కు వచ్చివుండేది కాదు. కాని వారు పోటీ పెడతామని ప్రకటించి ముఖ్యమంత్రికి వెంటనే దెబ్బతీయడానికి అస్కారం కల్పించారు.

దేటిక్కిన అవకాశాన్ని ముఖ్యమంత్రి వదులుకోలేదు. 1959 నుండి స్పీకరు అభ్యర్థిని నిర్ణయించే అధికారం పార్టీ

—తరువాయి 12వ పేజీలో

మీకు కొండమీద కోతికావాలా?
—సారీ సార్, తేలేం.

కంకార్డ్ విమానంలో కావాలా రిజర్వేషన్?
—ప్రయత్నిస్తాం.

చంద్రలోక యాత్రకు టికెట్లు బుక్ చేయాలా?
—శ్రీహరికోట రాకెట్ కేంద్రంవార్ని అడిగిచూస్తాం.

మీ పెరట్లో రూపాయలుకాసే, పోసి
మొలగొలుకు బియ్యం
ధారగా కుమ్మరించే చెట్టునాటాల్నా?
—కష్టమే, శాస్త్రజ్ఞుల సలహా కావల్సివుంటుంది.

ఇవన్నీ ప్రస్తుతానికి వెయిటింగ్ లిస్టులోనే-

మీక్కావలసిన, మీ కుటుంబంలో యావన్మందికి కావలసిన అన్నివస్తువులూ, వాటిలో అన్నిరకాలూ అఫ్‌కోర్స్, అందుబాటులో ఉండే ధరలకు అందించి, అలరిస్తుంది

'పినాకిని'

మా వివిధవిధ విభాగాలతో మిమ్మల్ని
పదేపదే రప్పించే స్వీడిష్, పోనీ స్వీటిష్
పోకడలతో వెలసింది నెల్లూరులో

పినాకిని సూపర్ మార్కెట్

మాకున్నవి రెండే రెండు:ఫోన్లు : అక్షరాలా
1. ఒకటి రెండు మూడు నాలుగు; 2. ఒకటి మూడు నాలుగు మూడు

# హైదరాబాదులేఖ

(మొదటిపేజి తరువాయి)

నాయకులకే పద- తూవర్యాని సాంప్రదాయం గుర్తుచేస్తూ కాంగ్రెసు అగ్రనాయకులు బ్రహ్మానందరెడ్డి, పి.వి. అసమ్మతివర్గం చేస్తున్న చర్యలను తెలియజేశారు. కాంగ్రెసు అధ్యక్షులు ముఖ్యమంత్రి వాదాన్నే బలపరచారు. తాత్కాలికంగా అసమ్మతి వర్గం కోర ముడిచినట్లు నటించారు. అధిష్టానవర్గం కాలికు శిరోధార్యము అన్నారు.

తమ ఆటకట్టు అయిందంటే అసమ్మతి వర్గం చిత్తుగకుండా ఓటమి అంగీకరిస్తారని ఎవరైనా అనుకోవటం పొరపాటు అని పార్టీమీటింగులో జరిగిన గలాటా రుజువుచేసింది. పి. వి. సన్మానసభలో గాంధీభవనంలో జరిగిన సంఘటనలే దానికి ఆధారం.

ఏమయినా సంవత్సరంగా రాష్ట్రంలో నెలకొనిన ప్రశాంత వాతావరణం భంగపడింది. కేంద్రనాయకులు ఢిల్లీలోకూడా అసమ్మతివర్యులు కసుక్కోలేకపోతే శాసనసభ మొదటిరోజున జరిగిన రభసముక్తిరి మరొక పరిణామానికి దారితీయవచ్చు. ఒక వైపున జయప్రకాశ్ తన ఉద్యమాన్ని వ్యాప్తం చేస్తానంటుంటే, ప్రతిపక్షాలు కాకుండా కాంగ్రెసులో మరొక దానికి అనువైన వాతావరణం కల్పించినట్లు అవుతుంది.

పార్టీ మీటింగులో స్పీకరు అభ్యర్థి విషయం చర్చించాలంటే ముఖ్యమంత్రి అదిరిపోతారని అసమ్మతివర్గం భావించింది. ఇటో ఇటో తేల్చుకోడానికి ముఖ్యమంత్రి సంసిద్ధత ప్రకటిస్తారని వారు ఊహించని సత్యం. ఎలాగో ఒకలాగు గందరగోళం సృష్టించాలనుకున్న వారికి పార్టీ మీటింగు ఏర్పాటైతే అదే దారను కున్నారు.

పత్రిక స్టేటుమెంటుపై సంతకాలు పెట్టిన చేసినవారు, కౌన్సిల్ సభ్యులు పోగా పార్టీమీటింగులో కనపడినవారు పది మందిలేరు. అత్యల్పసంఖ్యలో వున్న తమ బలం చూసుకొని హతాశులై జైపాల్ రెడ్డి, గోవిందసింగు తప్పనిసరిగా గలాటాకు దారితీసారు. మాజీమంత్రి సిద్దారెడ్డికి ముఖ్యమంత్రి వ్రాసిన ఉత్తరం కావాలట! స్పీకరు అభ్యర్థి నిర్ణయం హక్కు ఎలాగూ గబ్బు పట్టింది కనుక పార్టీలోనికి తీసుకున్న స్వతంత్ర అభ్యర్థుల అర్హతపై గందరగోళం సృష్టించారు.

సహనం చిత్తవకుండా ముఖ్యమంత్రి కార్యదక్షుడు అనిపించుకున్నారు. తనవారెవరో పైవారెవరో తేలిపోయింది. పార్టీలో సభ్యులను చేర్చుకోవటం నాయకునిదే హక్కు అని స్పష్టం చేసారు. అయినా మొగుడ్నికొట్టి మొగసాల కెక్కినట్లు అసమ్మతియులు గోల చేయనేచేసారు. కాంగ్రెసు అగ్రనాయకులకు యీ విషయాలు తెలియచేస్తానన్నారు, ముక్తసరిగా చెక్కుచెదరని ముఖ్యమంత్రి.

తాత్కాలిక గవర్నరు ఉపన్యాసాన్ని చదవనివ్వకుండా అడ్డుపడాలని ప్రయత్నించి ప్రతిపక్షసభ్యులు ఎవరికి వారుగా తప్పుకున్నారు సభనుండి వాకౌట్ పేరుతో. గవర్నరు ఉపన్యాసం, ప్రతిపక్షుల ఆర్భాటంకూడా లాంఛనాలు అయాయి ఈ దేశంలో.

స్పీకరు పదవికి కాంగ్రెసు అభ్యర్థిగా ముఖ్యమంత్రి ఎన్నిక చేసుకున్న దశరథరామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక అవడంలో ఎవరికీ సందేహంలేదు కాని చూస్తూ ఊరుకోలేక చేసినట్లు శ్రీరాములు, శ్రీనివాసులురెడ్డి నామినేషన్లు వేసారు కానీ ఉపసంహరించుకున్నారుకూడా. ఒక విషయం మాత్రం స్థిరపరచారు - వారిద్దరూ కాంగ్రెసుకు వ్యతిరేకులమని.

అన్ని మనకుందికే అనట్టు ఇందులో కాంగ్రెసువారికి సంతోషం కలిగించివుంది కూడా. కాంగ్రెసుపార్టీలో సభ్యత్వమునకు దరఖాస్తుచేసిన శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి కాంగ్రెసుమీదనో ముఖ్యమంత్రిమీదనో కోపంవచ్చి తన దరఖాస్తును ఉపసంహరించుకున్నామని ప్రకటించారు. తిమ్మారెడ్డి కాంగ్రెసునుండి వైదొలగుతున్నానని ప్రకటిస్తే పీడ వదిలింది అనుకున్నారేమో శ్రీనివాసులురెడ్డికూడా కాంగ్రెసపార్టీ సభ్యత్వం అక్కరలేదంటే అనుకున్నారు. తనను రాదంటే కాంగ్రెస వేదనుకునేవారెవరైనా యీలా నిస్పృహ, నిరాశావరులు కావల్సిందే. తిరుగుదాటుకు, పార్టీవిధేయతకు తనదే యుద్ధమనుకుంటే క్రమశిక్షణ గంగలో కలవాల్సిందేకదా!

---

## జమీన్ రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు 20-00 |
| 6 మాసములకు | రు 11-00 |
| విడిప్రతి | 00-40 |

ఆరుమాసములకు తక్కువచందా తీసుకొనబడదు.



నాయుడుపేటలో స్వయం ఉపాధికల్పనాపథకంక్రింద పెంసిన శ్రీకాంత్ ఎంటర్ ప్రయిజెస్ వ్యాపారసంస్థకు ప్రారంభోత్సవం జరుపుతున్న సిండికేట్ బ్యాంక్ అభివృద్ధిశాఖ మేనేజరు కె. వి. షెనాయ్. ఆయనకు కుడివైపునవున్నవారు నాయుడుపేట సిండికేట్ బ్యాంకి మేనేజరు ఎ. నరసింహయ్య.

## In the Court of the Subordinate Judge of Anantapur.

ఓ. ఎస్. 8/72 ఇ. పి. 44/72

శ్రీ రామకృష్ణ ఫైనాన్సు కార్పొరేషన్ —అర్జీదారు

శివరామలింగం వగైరా —రెస్పాండెంట్లు

వేలం ప్రకటన

రెస్పాండెంట్లు స్థావరము. 21-3-75 పగలు 11 గంటలకు పై కోర్టులో వేలం పాడబడును. సవాలుచేసి కొనువారు కొనవచ్చునను సంగతి యిందువల్ల తెల్పడమైనది.

Schedu'e

1. House situated in old No 8 D. N. 132 Asst. No. 4646, New ward No 10 D. No 202 Boundaries:- East: House of Mahadeva Rao West: House of J. Ramaiah, North: Rastha South: Cement Road- East to west 12×48 feet or 3 658×14.630 metres.

2 Old ward No 14 Door 262, New ward No 16, Door No 333, Asst. No 876?.

Boundaries:— East Road- West: Sandu, North & South: House of K C Govindappa, Parasuramappa Door way to the East Measuring East to West 75×16 feet or 22 860×4.877 Metres.

—G. R. VISWA MURTHY, Advocate for Petitioner.


# నాయుడుపేట రైతాంగానికి శుభవార్త

మీరు నెల్లూరుకు పోకుండానే నెల్లూరు ధరలకే అన్ని విధములైన

ఆయిల్ ఇంజన్లు, మోటార్లు, స్టార్టర్లు, పంపుసెట్లు

మొదలగు పరికరములు మావద్ద లభించును.

స్వయం ఉపాధి కల్పనాపథకంద్వారా 'సిండికేటు బ్యాంకు" వారు ఆర్థిక సహాయ సహకారములందించినందుకు వారికి మా కృతజ్ఞత లందజేయుచున్నాము.

# శ్రీకాంత్ ఎంటర్ ప్రైజస్

దర్గా రోడ్డు ★★★ నాయుడుపేట


Edited Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparaluvari Street, Nellore A. P.